# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 11 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## కేసీఆర్‌ను కుర్చీలోంచి

# దించింది నేనే

**పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే**
**కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు.. కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు**
**తెలంగాణ కోసం ఎన్నిసార్లు అయినా ఢిల్లీకి వెళ్తా :**
**చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 10 (ప్రభాత ఉదయం):** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం ..మిగతా 2లో



## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో

# ఏం నడుస్తలేదు

**ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్**
**గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం..**
**బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి 10 (ప్రభాత ఉదయం):** రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను ..మిగతా 2లో

## నేను ఎవరి సింపతీ మీద

# రాజకీయాల్లోకి రాలేదు

**రాజకీయంగా ఫైట్ చేస్తా**
**త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి**



హైదరాబాద్, మార్చి 10 (ప్రభాత ఉదయం): తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ

## మిలియన్ మార్చ్‌కు

# నేటితో 14 ఏళ్లు

**నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు**



2

## ఎమ్మెల్యే కోటా

# ఎమ్మెల్సీల కోసం నామినేషన్

**నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు**
**సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు**
**బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్**




2

## ప్రణయ్ హత్య కేసులో

# నల్గొండ కోర్టు సంచలన తీర్పు

**సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష**



**నల్గొండ, మార్చి 10 (ప్రభాత ఉదయం):** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష ..మిగతా 2లో

## ఓటర్ల జాబితాల్లో

# అవతకవకలపై చర్చకు పట్టు

**దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య**
**లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**



**న్యూఢిల్లీ, మార్చి 10 (ప్రభాత ఉదయం):** ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో ..మిగతా 2లో



## సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళం అందజేసిన కొండ పరమేష్ గౌడ్

శంషాబాద్, మార్చ్ 10( ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లీ 11 వార్డ్ హైదరాబాద్ బెంగళూరు నేషనల్ హైవే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ ముందుకు వచ్చారు. శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరేందర్ సూచన మేరకు కొండ పరమేశ్ గౌడ్ 40 వేల రూపాయలు సి సి కెమెరాల ఏర్పాటుకు విరాళం అందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అసాంఘిక శక్తుల ఆట కట్టించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. . రేనట్ల అశోక్ గౌడ్. దామోదర్ గౌడ్ (చంటి) పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

మొదటి పేజీ తరువాయి...

గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

మొదటి పేజీ తరువాయి...

చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుము అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

హైదరాబాద్, మార్చి 10 (ప్రభాత ఉదయం): ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ వచ్చారు.

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు


మొదటి పేజీ తరువాయి...

చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు.

# బొలేరో వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్

### నలుగురికి తీవ్ర గాయాలు, పది మందికి స్వల్ప గాయాలు







గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి10(ప్రభాత ఉదయం)గద్వాల్ నుంచి ఇటిక్యాల మండలం వైపు కూలీలను తరలిస్తున్న బొలేరో వాహనాన్ని ఓ ట్రాక్టర్ ఢీకొంది కొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సుమారు 10 మందికి పైగా స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన సోమవారం గద్వాల పట్టణ పరిధిలోని జమ్మిచేడు వద్ద చోటు చేసుకుంది. గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధరూర్ మండలం పాతపాలెం, జాంపల్లి గ్రామాలకు చెందిన దినసరి కూలీలను రోజు మాదిరిగానే పాతపాలెంకు చెందిన మైబు తన బొలేరో వాహనంలో ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామంలో మిరుప పంటలో కూలీ పనులకు తరలిస్తున్నారు. ఇదే క్రమంలో కూలీలు తరలిస్తున్న బొలేరో వాహనం జమ్మిచేడు వద్ద కర్నూల్ రోడ్ పై ఎర్రవల్లి చౌరస్తా వైపు వెళ్తున్న సమయంలో జమ్మిచేడు వద్ద అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నవీన్ అతివేగంతో బొలేరో వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బొలేరో వాహనం బోల్తా పడగా అందులో ఉన్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు కాగ మరి కొందరికి స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ పోలీసులు క్షతగాత్రులను వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇందులో ధరూర్ మండలంలోని జాంపల్లి, పాత పాలెం గ్రామాల నుండి సుమారు సుమారు 40 మంది దినసరి కూలీలు ఉన్నారు. వీరంతా ధర్మవరం గ్రామానికి మిరప పంటలో కూలీ పనులకు బొలెరో వాహనంలో వెళుతున్నారు. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగ వారిని చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రి కి తరలించారు. సుమారూ 10 మందికి స్వల్ప గాయలు కాగ వారిని గద్వాల జిల్లా ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు.

**క్షతగాత్రులకు పరామర్శ**

జమ్మిచేడు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి గద్వాల జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పలువురు పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారులకు, వైద్యులకు సూచించారు. పరామర్శించిన వారిలో పీఏసిఎస్ చైర్మన్ ఎంఏ సుభాన్, జమ్ములమ్మ ఆలయ కమిటి చైర్మన్ వెంకట్రాములు, నాయకులు, అలాగే జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు రంజిత్, తదితరులు ఉన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి...

విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పేషెంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.



## ఆధునిక వసతులతో అందుబాటులోకి వివాహ వేదికలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### పెద్ద షాపూర్‌లో అధర్వ బిల్డర్స్ ఆధ్వర్యంలో సిరిని గార్డెన్ ప్రారంభం

శంషాబాద్,మార్చ్ 10( ప్రభాత ఉదయం) మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వసతులతో ఏర్పాటు చేస్తున్న వివాహ వేదికలు అందుబాటులోకి వస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో అధర్వ డెవలపర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన సిరిని కార్పొరేట్ గార్డెన్ ను మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి . మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తో కలిసి ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు ఆధునిక హక్కులతో సకల సౌకర్యాలతో వివాహ వేదికలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకొని శుభకార్యాలని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఒకే చోట రకరకాల శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా అనేక వసతులతో వేదికలను రూపొందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన గార్డెన్ పెద్ద షాపూర్కు గర్వకారణంగా నిలుస్తుందని శకలై అన్నారు. ఇలాంటి నిర్మాణాలు రావడం వల్ల ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. అధర్వ యాజమాన్య సభ్యులు సర్వోత్తమ్ కులకర్ణి. సుబ్బారావు. వినోద్. ఇంజమూరి శ్రీనివాస్. మాధవ శర్మ. రానా తదితరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి . చెక్కల ఎల్లయ్య తో పాటు మండల ప్రముఖులు మహేందర్ రెడ్డి. కొడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. చెక్కల చంద్రశేఖర్. అనగొనే శ్రీకాంత్ గౌడ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. జగదీష్ ముదిరాజ్. కేదార్ నాథ్. మల్లేష్ యాదవ్.జిల్లా శ్రీనివాస్. బుద్ధం కపిల్ , శ్రీశైలం యాదవ్. ఉదయ్ గౌడ్. బుద్ధం మహేందర్ యాదవ్. గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కుర్చీలోంచి దించించి నేనే

మొదటి పేజీ తరువాయి...

అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

హైదరాబాద్, మార్చి 10 (ప్రభాత ఉదయం): తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్బంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు.


# విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన సావిత్రీబాయి పూలే



సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న టీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి, తదితరులు



జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్

బుద్వేల్, మార్చి10(ప్రభాత ఉదయం) : విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమౌతుందని 174 సంవత్సరాలకు పూర్వమే నమ్మిన సావిత్రీ భాయి పూలే అప్పట్లోనే పుణేలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసి చదువులు చెప్పిన సంఘ సంస్కర్త అని వక్తలు కొనియాడారు. రాజేం ద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాజేం ద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సావిత్రీ భాయి పూలే వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, టీ టీడీపీ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలాజ్, రాజేంద్రనగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీరెడ్డి, రాజేంద్రనగర్ బాబు జగ్జీవన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, కాంగ్రెస్ నాయకులు చెరుకు అమరేందర్, మహిళా నాయకురాలు ఎం.యాదమ్మ యాదవ్, రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశ్, ఎస్.వెంకటేశ్, దళిత సంఘాల నాయకులు పంబాల రాజు, గొడుగు సంజీవ, కోరని శ్యామ్, ఎం.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్ లు మాట్లాడారు. మహారాష లో 1831 జనవరి 3వ తేదీన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆమె 1897 మార్చి 10వ తేదీన 66సంవత్సరాల వయస్సులో మరణించారన్నారు. ఆమె బ్రతికున్న కాలంలో కులమతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమాస్వరూపిణీ అని కొనియాడారు. అంటరాని తనం మంచిది కాదని తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలసి పోరాటం చేసిన గొప్ప దీర వనిత సావిత్రీభాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయాల సాధనకోసం నీటి తరం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధంతి కార్యక్రమాల నిర్వాహకులు కె.క్రిష్టమాచారి, ఎస్.యాదయ్య ముదిరాజ్, డి.సత్యనారాయణ ముదిరాజ్, బిక్షపతి, జి.అంజయ్య గౌడ్, రాధాక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి వెంకన్న కు వినతి పత్రం అందచేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## డివిజన్ అభివృద్ధికి నిధులు విడుదల చేయండి: తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, మార్చి10(ప్రభాత ఉదయం): మైలార్ దేవుపల్లిలో అభివృద్ధి పనులకు నిదులు కేటాయి ంచాలంటు ఆ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి.వెంకన్న ను కలసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ అభివృద్ధికి పెట్టిన ప్రపోజల్స్ ను పరిశీలించి నిధులు మంజూరు ఇవ్వాలన్నారు. డివిజన్ పరిధిలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్స్, దేవాలయ పనుల గురించి అంచనాలు వేయించి సమర్పించడం జరిగిందన్నారు. డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి వివరించారు. దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.



## పటేల్ యూత్ ఫోర్స్ సెక్రటరీగా పి. బాలరాజు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి10(ప్రభాత ఉదయం)మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ జోగుళాంబ గద్వాల జిల్లా సెక్రటరీగా పి.బాలరాజును నియమించినట్లు జిల్లా కన్వీనర్ కొత్తగణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు సామాజిక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పటేల్ యూత్ ఫోర్స్ ముందు ఉండాలని కోరారు.



## అక్షర కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో

గద్వాల టౌన్,మార్చి10(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ నందు సోమవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, డైరెక్టర్ హరిత, ప్రిన్సిపల్ రత్నంలు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రగతిని ప్రపంచ గతిని మార్చగలిగే ప్రభలమైన శక్తి శాస్త్ర సాంకేతిక రంగాలకు శాస్త్రవేత్తలకు ఉందని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే విధంగా విద్యార్థులచే సైన్సు ప్రాజెక్టులు ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. విద్య అనేది ఉపన్యాస పద్ధతిలో కాకుండా చేయడం ద్వారా నేర్చుకోవడం అనే విధానంలో అందించడం జరగాలని, ఇలాంటి సైన్స్ ఎక్స్ పో లు పిల్లలలో నేను చేయగలను, నేను సాధించగలను అనే భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను సందర్శించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోరు, మోటారు ఏర్పాటు



బోరు మోటారును ప్రారంభిస్తున్న దాతలు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు




పూర్వ విద్యార్థి, బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డిని సన్మానిస్తున్న మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, ప్రధానోపాధ్యాయురాలు కె. శ్రీలత

బుద్వేల్, మార్చి10(ప్రభాత ఉదయం) : ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని రాజేంద్రనగర్ మం డల విధ్యాధికారి శంకర్ రాథోడ్ కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు ముందుకు వచ్చి రూ.2లక్షల విలువతో బోరు వేయించి, మోటారు బిగిం చిన సందర్భంగా సోమవారం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. బోరు మోటారును దాతల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న నేపద్యంలో పాఠశాల ప్రధానో పాద్యాయులు కె.శ్రీలత. ఉపాద్యాయులు శ్రీనివాస్ సాగర్. రజియా బేగం, సాయి ప్రసాద్రావు, రంగారెడ్డి, జ్యోతి. జాకిరాబేగం లు స్థానికుర్తా ఉన్న దాతలను, పూర్వ విద్యార్థులను సంప్రదించి బోరు వేయించారు. ఆ బోరు కు మోటారును అమర్చి విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకువచ్చారు. దాతలు జోరు వేయగా పాఠశాల పూర్వ విద్యార్థి బొక్క బాల్ రెడ్డి, స్థానిక వ్యాపారి శ్రీనివాస్ రెడ్డి. జీవితారెడ్డి. ఎం కొమురయ్య లు ముందుకు వచ్చి మోటారు బిగించారన్నారు. ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఇలానే ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వర్శిటీలో ఒక్క సెక్యూరిటీ గార్డును కూడా తొలగించం

**తేల్చి చెప్పిన వైస్ చాన్సలర్**

బుద్వేల్, మార్చి10(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ గార్డులు గా పనిచేస్తున్న వారిలో ఒక్కరిని కూడా తొలగించం అని వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య సెక్యూరిటీ గార్డులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. సోమవారం మద్యాహ్నం వర్శిటీ పరిపాలన భవనంలోని వైస్ చాన్సలర్ చాంబర్ లో రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజీ లతో కలసి ఆయన సెక్యూరిటీ గార్డులతో సమావేశమైనారు. ఈ నెల 20న వర్శిటీ లో ముగ్గురు సెక్యూరిటీ ఆఫీసర్లు, 27మంది సెక్యూరిటీ గార్డులను విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను తీసుకోవడానికి నోటిఫికేషన్ ఇవ్వడంతో సెక్యూరిటీ గార్డులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ దగ్గరకు వెళ్లి తమను తొలగించకుండ చూడాలని వేడుకున్నారు. వారికి వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ కూడా పరోక్షంగా మద్దతు తెలిపారు.ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కూడా వైస్ చాన్సలర్ తో మాట్లాడి నా నియోజకవర్గంలో ఉన్న సెక్యూరిటీ గార్డులెవరిని తొలగించవద్దని, అవసరమైతే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని మాట్లాడారు. ప్రేమావతిపేట్, బుద్వేల్ ప్రాంతాలకు చెందిన వందలాది ఎకరాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు సమయంలో ఈ ప్రాంత ప్రజలు ఇచ్చారని, వారిని కనీసం సెక్యూరిటీ గార్డులగా కూడా తీసుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను తీయవద్దని చెప్పారు. దీంతో సోమవారం వైస్ చాన్సలర్ సెక్యూరిటీ గార్డులతో సమావేశం నిర్వహించారు. కొత్త వారిని తీసుకుంటామని, అయితే మీలో ఒక్కరిని కూడా తొలగిం చమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ ను కూడా పిలిపించి అయన సమక్షంలో తెలియజేశారు. వైస్ చాన్సలర్ నిర్ణయం పట్ల సెక్యూరిటీ గార్డులు హర్షం వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలకైనా 25సం వత్సరాలుగా పనిచేస్తున్నామని, తమను తొలగించకుంటే మంచిదని గుర్తు చేశారు. తమకు సహకరించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తో పాటు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## కిస్మత్ పూర్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షునిగా రామచంద్ర రావు



బండ్లగూడ, మార్చి 10(ప్రభాత ఉదయం) కిస్మత్పూర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా జి. రామ్ చందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ లోని ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నుకున్నారు. ఉ పాధ్యక్షులుగా ఏ.రామచంద్ర రెడ్డి ప్రధాన కార్యదర్శిగా విట్టలయ్య కోశాధికారిగా మధుసూదనారావు గౌరవ అధ్యక్షులుగా ఏ. సత్తయ్య గౌడ్ ఎం దశరథ్ ముదిరాజులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రామ్ చందర్ రావు మాట్లాడుతూ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శోభాయమానంగా శ్రీ శ్యామ్ బాబా శోభాయాత్ర



శ్యామ్ బాబా శోభాయాత్ర లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



శోభా యాత్రలో పాల్గొన్న భక్తులు

బుద్వేల్, మార్చి10(ప్రభాత ఉదయం): అత్తాపూర్ లో సోమవారం శ్రీ శ్యామ్ మిత్ర మండలి అద్వర్యంలో శ్రీ శ్యామ్ బాబా నిషాన్ యాత్ర ఘనంగా జరిగింది. 14సంవత్సరాలుగా అత్తాపూర్ లో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. అత్తాపూర్ లో ప్రారంభమైన ఈ శోభాయాత్రలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అత్తాపూర్ నుంచి ప్రారంభమైన శోభా యాత్ర కిషన్ బాగ్, బహదూర్ పుర, పురానాపూల్, జమెరాత్ బజార్, బేగంబజార్ మీదుగా కాచిగూడ లో గల శ్రీ శ్యామ్ బాబా మందిరం వరకు కొనసాగింది. వందల సంఖ్యలో భక్తులు ఈ శోభా యాత్రలో పాల్గొన్నారు. దారి పొడవునా పాటలు, భజనలు చేస్తు శోభాయాత్ర ముందుకు సాగింది.



# నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు

## లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకం

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు

కూకట్‌పల్లి, మార్చి 10 (ప్రభాత ఉదయం) నేరాల నియంత్రణకే సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మస్జీద్-ఏ-మహమ్మదీయ, గౌతమ్ నగర్ లో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ను మస్జీద్ ఆవరణలో ఎస్ఐ రాంనారాయణ్ తోకలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు చేసేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన మస్జీద్-ఏ-మహమ్మదీయ పెద్దలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ పెద్దలు మాకసూద్, సయ్యద్ గౌస్, అజ్మీర్, ముజీబ్, అజీమ్, నజీర్ ఖాన్, కైసర్, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవికాలంలో నీటి సరఫరాకు అంతరాయం కలిగించకూడదు

## జలమండలి అధికారులకు సూచించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చి 10 (ప్రభాత ఉదయం) ఎండాకాలంలో నీటి సరఫరాను నిరంతరాయంగా అందించడానికి జలమండలి అధికారులతో సమీక్ష బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి డిమాండ్ పెరుగుతుంది, దీనిని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా వ్యవస్థలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిచేసి ఒకవేళ నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంటే, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించడం సూచించారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పించి నీటిని పొదుపుగా వాడటం, నీటి వృథాను అరికట్టడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ జలమండలి మేనేజర్ అనిల్ కుమార్, కూకట్ పల్లి జలమండలి మేనేజర్ డి.సతీష్ కుమార్, తోపాటు బాలానగర్ డివిజన్ కు సంబంధిచిన లైన్ మెన్లు హాజరైయారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు కార్యదర్శి జమాపణ చెప్పాలి

కొత్తకోట, మార్చి 10(ప్రభాత ఉదయం) గ్రామపంచాయతీ కార్మికులను దొంగలుగా చిత్రీకరిస్తూ మాట్లాడిన కార్యదర్శి నరేష్ క్షమాపణ చెప్పాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. కొత్తకోట గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని పాలెం గ్రామకార్యదర్శి నరేష్ కు కోరగా గ్రామపంచాయతీ కార్మికులు దొంగలు అని చిత్రీకరిస్తూ సంబోధించి మాట్లాడడం జరిగింది వాళ్లు దొంగలు కాదు గ్రామపంచాయతీ కార్మికులు పారిశుధ్య పనులు చేసేవారని చెప్పినా వినకుండా మొండిగా జిపి కార్మికులు దొంగలు అంటూ పదే పదే మాట్లాడడం జరిగింది . కార్యదర్శి నరేష్ వెంటనే జి పి కార్మికులకు క్షమాపణ చెప్పాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు సోమవారం నాడు పాలెం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు కరోబార్ బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించి బకాయి వేతనాలు తెలుపులో జరుగుతున్న జ్యాప్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వం జీపీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షల పెంచాలని కోరారు.

# జలమండలి ఉద్యోగుల కోసం సత్వర ఆరోగ్య సేవలకు ప్రత్యేక యాప్!

## ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి



జలమండలి ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక యాప్ ను ప్రారంభిస్తున్న ఎండి అశోక్ రెడ్డి

ఖైరతాబాద్, మార్చి 10(ప్రభాత ఉదయం) జలమండలి ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక యాప్ రూపొందించారు. బోర్డు పరిధిలో హెల్త్ కార్డు ఉన్నవాళ్లకు ఆరోగ్య సేవల్ని మరింత సులభతరం చేసేందుకు మెడ్ ఫ్లాష్ అనే మొబైల్ అప్లికేషన్ తయారు చేశారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి.. ఈ అప్లికేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలమండలి ఉద్యోగుల కోసం ఇలాంటి యాప్ తయారు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ యాప్ ను అర్హులైన వారు వినియోగించాలని తెలిపారు. డివిజన్లలో ఆరోగ్య సేవలకు సంబంధించిన పనిచేసే వాళ్లకు.. ఈ యాప్ వినియోగం గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్త్ కార్డు ఉన్న ఉద్యోగులకు సత్వర ఆరోగ్య సేవలు అందించేందుకు ఈ యాప్ తీసుకొచ్చారు. ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తినప్పుడు ఈ యాప్ ఉపయోగించి సేవల్ని పొందవచ్చు. యాప్ ద్వారా ఆ వివరాలు నమోదు చేసుకుంటే ఏజెన్సీ వాళ్లు వెంటనే స్పందించి.. ఆరోగ్య వివరాలు, మంచి వైద్యం అందించే ఆసుపత్రులను కూడా సూచిస్తారు. అవసరమైతే.. అంబులెన్స్ ను కూడా ఇంటి దగ్గరకు పంపించే సౌకర్యాన్నీ కల్పించారు హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్యాష్ లెస్ సర్వీస్ అందించడం దేశంలోనే మొదటి సారి కావడం విశేషం. జలమండలిలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్ దాదాపు 6685 మందికి హెల్త్ కార్డులు ఉన్నారు. వీరితో పాటు వీరి మీద ఆధారపడిన వారందరు.. దీని ద్వారా సంవత్సరానికి రూ. 3 లక్షల వరకు ఉచిత సేవలను పొందవచ్చు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్. ప్రవీణ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ. శ్రీధర్, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రావిడెన్స్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెండ్ జ్యోతి బాల, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రజావాణికి 38 ఫిర్యాదులు



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి10(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (38) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 25న ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్

## ఎల్ సైదా నాయక్ ఏ.ఎస్.పి,గద్వాల్

గద్వాల్,మార్చి10(ప్రభాత ఉదయం) ఈ నెల 25న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు గద్వాల్ అసిస్టెంట్ పోస్టల్ సూప రింటెంటెంట్ ఎల్ సైదా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 20 చివరి తేదన్నారు. హైదరాబాద్ రీజియన్ ప్రాంతం పోస్టల్ ఉద్యోగుల పెన్షన్ విషయాలకు సంబంధించిన ఫిర్యాదులను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, హైదరాబాద్ రీజియన్, తెలంగాణ సర్కిల్, డాక్ సదన్, 5వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్-500001 అనే చిరునామాకు పోస్ట్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చు అని అయన తెలిపారు.




# పీజీ సెంటర్ ఉమెన్స్ హాస్టల్‌లో హెల్త్ క్యాంప్ నిర్వహణ



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి10(ప్రభాత ఉదయం)గద్వాలలోని ప్రభుత్వ పీజీ సెంటర్ మహిళల వసతి గృహంలో సోమవారం ఉప్పేరు మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఏంజెల్, మెడికల్ ఆఫీసర్స్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ శరణ్య, డాక్టర్ సమ్రీమ్ కౌసర్ లు పాల్గొని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండడానికి జాగ్రత్తలు సూచించారు. కొంతమంది బ్లడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెవ్వ వెంకట్ రెడ్డి హాస్టల్లో అమ్మాయిలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలపై స్పందించి వైద్య సహాయం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి సూపర్వైజర్, ఎంఎల్ హెచ్ పి బి.శ్వేత, ఏఎన్ఎం విజయలక్ష్మి, మహాలక్ష్మి, జయలక్ష్మి, కల్పన, వర్కర్లు, అధ్యాపకులు అరవింద , డా. గోపీనాథ్ రాథోడ్ , వి.గణేష్, నమ్రత బోధనేతర సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌యుఐ మేడ్చల్-మల్కాజిగిరి సోషల్ మీడియా చైర్మన్‌గా చిన్న స్వామి నియామకం

కూకట్‌పల్లి, మార్చి 10 (ప్రభాత ఉదయం) ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్-మల్కాజిగిరి సోషల్ మీడియా చైర్మన్ గా చిన్న స్వామి నియామకమయ్యారు. ఈ సందర్భంగా చిన్న స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్-మల్కాజిగిరి సోషల్ మీడియా చైర్మన్ నన్ను నియమించిన ఏఐసీసీ-ఇంఛార్జి కన్హయ్య కుమార్, జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, జాతీయ చైర్మన్ వివేక్ గిరి, రాష్ట్ర చైర్మన్ కామిరెడ్డి శశాంక్, తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి10(ప్రభాత ఉదయం)ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ కు పరీక్షలకు సెట్ ' సి' ప్రశ్నా పత్రాన్ని ఎంపిక చేశారు. జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలలో మొత్తం 3,698 మంది విద్యార్థులకుగాను 3,594 విద్యార్థులు హాజరు కాగా 104 మంది గైర్హాజరయ్యారు. పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజ్ అకస్మికంగా తనిఖీలు చేపట్టారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608